రదా ప్రొడక్షన్స్ వారి

(వ్యవస్థాపకులు:
డవల్లి రామబ్రహ్మం
గారు)



# పల్నాటి యుద్ధం

డైరక్షన్ :- ప్రసాద్

ఫేమస్ ఫిలిమ్స్ సర్క్యూట్ వారి విడుదల

## తారాగణం

| | |
|---|---|
| బ్రహ్మన్న : | డాక్టరు జి. వి. సుబ్బారావు |
| నాగమ్మ : | శ్రీమతి కన్నాంబ |
| నలగామరాజు : | శ్రీవత్స వెంకటేశ్వరరావు |
| నరసింగరాజు : | లింగమూర్తి |
| కొమ్మరాజు : | డాక్టరు జి. వి. సీతాపతిరావు |
| మలిదేవరాజు : | డి. యస్. సదాశివరావు |
| బాలచంద్రుడు : | ఎ. నాగేశ్వరరావు |
| అలరాజు : | కోనేరు కుటుంబరావు |
| కన్నమదాసు : | వి. కోటేశ్వరరావు |
| వీరారెడ్డి : | లింగం సుబ్బారావు |
| సుబ్బన్న : | వంగర వెంకటసుబ్బయ్య |
| మాంచాల : | యస్. వరలక్ష్మి |
| పేరమ్మ : | చంద్ర |
| కోయపిల్ల : | నారీమణి |
| నాట్యకత్తె : | రాజబాల |
| ఐతాంబ : | పి. విశ్వేశ్వరమ్మ |
| రేఖాంబ : | అన్నపూర్ణ |
| అన్నమ్మ : | గంగారత్నం |

# పల్నాటి యుద్ధము

## కథాసంగ్రహము

పగతో పగ చల్లారదని భారతనీతి. అన్నదమ్ముల పగలతోనే వల్లకాడై పోయింది పల్నాడుకూడా.

పల్నాటిసీమను అనుగురాజు కొడుకు నలగామరాజు పాలిస్తున్నాడు. సవతి తల్లి కొడుకు నరసింగరాజు యువరాజు. పేరుకు వారు రాజులేగాని పెత్తనమంతా మంత్రి బ్రహ్మనాయుడిదే. అనుగురాజు కాలంలో మంత్రాంగం చేతపట్టి ఆయన తరువాత నలగామాదులను పెంచి రాజ్యం ఏలిస్తున్న దాయనే. ఇప్పటికి మూడవ భార్య సంతు మలిదేవుడు. బ్రహ్మన్న నీడనే పెరుగుతూ - ఆయన వాక్యం బ్రహ్మవాక్యంగా మసలుతున్నాడు. ఈ పెద్దరికం నాయకురాలనే గామాలపాటి నాగమ్మ కిష్టంలేదు. ధన, బుద్ధి బలాలతో అనుగురాజు తరంలోనే ఆమె కూడా మంత్రాంగంలో చేయిపెట్టి పలుకుబడి సంపాదించింది. అదది అట్లా రచ్చకెక్కడం బ్రహ్మన్న కిష్టంలేదు. ఆ విధంగా రగులుతూన్న వారి విరోధాలు క్రొత్త మతావలంబనంతో మరీ పెచ్చుమీరిపోయినాయి. బ్రహ్మన్న వీరవైష్ణవుడు. నాయకురాలు పరమ శైవమతస్థురాలు. ఈ మత దురభిమానాలే పల్నాటికి చేటు తెచ్చినవి.

అనాటి రాజకీయాలనుబట్టి దూరదృష్టిగల నాయుడు హరిజనులకు మాచెర్ల చెన్నకేశవాలయంలో ప్రవేశం కలిగించాడు. ఈ సంస్కారం సనాతనాచార పరాయణులైన బ్రాహ్మణులకు - క్షత్రియులకు మనస్కరించలేదు. కన్నమదాసును సేనాపతిని చేయడంతో సైన్యంలో కలకలం బయలుదేరింది. ఆ సంగతినెరిగి నరసింగరాజు నాగమ్మతో సంప్రదించి దేశంలో విప్లవంరాకుండా అడ్డుపడమని బతిమాలి, మళ్లీ ఆమెను మఠంలోనుంచి రాజకీయరంగంలోకి తీసుకొనివచ్చారు. నాగమ్మ గురిజాల దర్బారులో వైదికుల, సనాతనుల వత్తాసు చూసుకొని, నాయని సంస్కారవిధానాన్ని విమర్శించి, అదంతా నాయుని స్వార్థపరత్వమని నేరారోపణ చేసింది. ఎత్తువారి చేబిడ్డడైన నలగామరాజు ఔను కాదనక ఆమెచేతి కీలుబొమ్మ వలె మౌనం వహించాడు. నాయుడు తనకక్కడ చోటులేదని తెలిసి సభను వదలి వెళ్ళాడు. సభలోవున్న మలిదేవాదులకది నచ్చలేదు. బ్రహ్మన్నతోపాటు మేమూ వెళ్ళిపోతాం, పల్నాడు పంచమన్నారు. నాగమ్మ, నరసింగరాజులు వద్దంటున్నా వినకుండా అఖండ పల్నాడును బ్రద్దలుచేసి మాచెర్లసీమను నలగామరాజు మలిదేవుని కిచ్చివేశాడు.

ఇందువల్ల తనముద్దులపట్టి పేరమ్మ హృదయానికి బాధ కలిగిస్తున్నానని నలగాముడు ఎరగడు. బ్రహ్మన్నవర్గంతో అల్లుడు అలరాజుకూడా మాచెర్లకు పయనం కట్టాడు. మామా, భార్యా యెంతచెప్పినా అతడు వినలేదు. పేరమ్మ కన్నీళ్లతో భర్తను సాగనంపింది. నాయుడు మాచెర్లలో మలిదేవుడికి పట్టంగట్టి - మందీ మార్బలం ఏర్పరచి అడవులు సాగుచేయించి - ప్రభుత్వం సాగిస్తున్నాడు.

నాయుడు వెళ్ళగానే గురిజాలమంత్రిత్వం నాగమ్మ వహించింది ఆమె చాలా తెలివైనమనిషి. బ్రహ్మన్న పెంపులేని ఆమెకు మనస్సు చురుక్కుమన్నది మాచెర్లను మళ్ళీ గురిజాల రాజ్యంలోకలిపి అఖండపల్నాడు చేస్తేగాని నిద్ర పట్టదు. యువరాజును చేతచిక్కించుకొని- సంక్రాంతి వినోదాలపేర కోడిపందెము కల్పించి మలిదేవాదులను ఆహ్వానించింది. నమ్మివచ్చిన నాయుడు వర్గానికి నరసింగరాజూ తానూ పంతాలుపెంచి రాజ్యం ఒడ్డించి మాయకోడిని ముందుపెట్టి ఓడించింది. మాటమేరకు మలిదేవాదులు మాచెర్లసీమ వదలి శ్రీశైలప్రాంతంలో ఏడేళ్లు వనవాసం చేశారు. మాచెర్లలోనైనా మగనితో కాపురం చేస్తాననుకొన్న పేరమ్మ ఆశలు ఈ వనవాసంతో నిరాశలై పోయినయ్ ఏడేండ్లు ఆమె అలరాజు కోసం ఎదురుచూస్తూ కాలంగడిపింది.

గడువు తీరగానే నాయుడువర్గం పొలిమేర మీదనిలిచి - ఉభయులకూ బంధువైన అలరాజును మాచెర్లను మళ్ళీ మా కివ్వమని రాయబారానికి పంపించారు. ఆ వార్తవిని నలగామరాజూ, పేరమ్మా పొంగిపోయినారు. పల్నాటి విభజన సుతరాం గిట్టని నాగమ్మ ఎదురుఎత్తువేసింది అన్నగారి పనుపున అల్లుణ్ణి పిలుచుకుని రావటానికి పోతున్న యువరాజుకు - దుర్బోధలుచేసి - అసలే అతనిలో రగులుతూన్న ఆశాగ్నిని రెచ్చగొట్టింది. నరసింగరాజు అతిథిగావున్న అలరాజును విషప్రయోగంచేయించి హత్యచేయించాడు. అలరాజు గురిజాలకు రాజై పోతాడన్న ఈర్ష్యతో స్వార్థపరుడైన మలిదేవుడే అలరాజును చంపించాడని ప్రజలలో పుకారు పుట్టించాడు. మగని చావువిని - పేరమ్మ సహగమనం చేసింది.

బ్రహ్మన్న కొడుకు బాలచంద్రుడు బొంగరాలాడుతూ అన్నమ్మ యెత్తిపొడుపుమాటలకు వులికి, యుద్ధానికి బయలుదేరాడు. దారిలో భార్య మాంచాల దీవనకోసం వెళ్ళి ఆమెమోహంలో కర్తవ్యం మరచిపోయినాడు. మాంచాల మగనికి వీరోచితధర్మం బోధించి - యుద్ధానికి సాగనంపింది. బాలుడు శిబిరానికి వచ్చేవేళకు బ్రహ్మన్న పగమాని, దండును మళ్లించ మంటున్నాడు. వీల్లేదని - హత్యకు హత్య సాగించవలసిందేననీ - నరసింగరాజే హత్యచేశాడనీ - అతన్ని చంపితీరుతాననీ ప్రతినజేసి - రణభేరి మ్రోగించాడు యుద్ధం మొదలైంది. ఉభయ పక్షాలు పరస్పర విజయావేశంతో హోరాహోరీగా సమరం సాగించినాయి.

బాలుడు మాటమేరకు నరసింగరాజు తలనరికి తండ్రి పాదాలమీద పడవేశాడు. అంతటితో యుద్ధం ఆగుతుందా? ఉభయ పక్షాలలోఉన్న వీరు లందరూ కత్తులపై ఒరిగి ప్రాణాలు వదలారు. చివరకు నాయుడుకూడ యుద్ధంలో కాలుపెట్టక తప్పలేదు. నాగమ్మేఎదిరించింది. ముఖాముఖిగావచ్చి-కల్లితెలుసుకొన్నారు. ఏమిటి చేసిన నిర్వాకం! పల్నాడు వల్లకాడుచేశా రిద్దరూ తమ పగలతో. చెన్నకేశవుడి ముందునిలచి ఈ మారణహోమం మాన్పించమనీ మానవులకు శాంతికల్పించమనీ - ప్రార్థించారు. ఆ ఆక్రందనమే ఈ నాటికీ విశ్వంలో మ్రోగుతూ ఉంది ఏ నాటికైనా యుద్ధాలు మానిపోయి మానవజాతికి శాంతి కలుగుతుందా?

# పల్నాటి యుద్ధము

## ప్రార్థన

కమలా మనోహర - గజరాజవరద
కాంచనా చలధీర - కందర్పజనక
పక్షీంద్రవాహన - పన్నగశయన
పరమదయాకర - పాపవిదూర
కామితమందార - ఘననీలవర్ణ
మాకాంక్షలీదేర్చు - మాచెర్లచెన్న!

## హరిజనులు

పురుషులు:

చూతమురారయ్యా - చెన్నయ్యను
చూతమురారయ్యా - ॥చూతము॥

స్త్రీలు:

కన్నులపండువుగా కన్నయ్యను
చూతమురారమ్మా!

పురుషులు:

తరతరాల పాపాలు
కరగి మరగి తొలగిపోయె
మొరవినెనో ఇలవేలుపు
దొరకెనేడు మనపాలికి ॥చూతము॥

స్త్రీలు - పురుషులు

ఎల్లలోకాలేలు చల్లన్నిసామినీ
కళ్లలోపెట్టుకుని కాపాడమందాము -

కన్నమదాసు

దర్శన మాయెనుగా - సామీ - నా
జన్మతరించెనుగా - సామీ ॥దర్శన॥
చెన్నుడు మముదయ చూచెనుగా
పొన్నలు పూవులు పూచెనుగా
వెన్నుని చూచిన మాకన్నులలో
పున్నమవెన్నెల కాచెనుగా ॥దర్శన॥

స్త్రీలు, పురుషులు

చంద్రవంక జాలువార నాగులేరు పొంగార
పలనాడే పెంయేరై పరవటించెగా ॥దర్శన॥

నాగమ్మ

ప॥ ఎవరవయా దేవా - నీ -
నిజమేమిటియా మహదేవా - నీవెవరవయా దేవా॥
అ॥ కరుణావిధి నీకనులనొక్కంటా
కాలానల శిఖదేవికయా - నీవెవరవయా॥
చ॥ జగదానంద విధాయకమా నీ
చిద్రూపమునే భావించేనా
నిఖిలభువన లయకారణమా - నీ
రుద్రమూర్తి నే భావించేనా - నీ వెవరవయా॥

## రైతులు

గురజాల రైతులు:
మేతదావిజీబిడ్డ మేలంపుటావా
నీటి కొరాటపడు నీలంపుటావా
మాచెర్ల అడవులూ మడుగులూ మనవే
మలిదేవుడడ్డినా మరలిరాకండీ

మాచెర్ల రైతులు:
అడవి పచ్చికలోన అడుగు పెట్టేరు
మడుగులో నీరాని మకిలజేసేరు
గడిదాటితే పట్టి కట్టివేసేము
మాచెర్ల అడవులూ మడుగులూ మావే

గురజాల రైతులు:
తెగతెంపులిక వచ్చు తెగవేసి చెప్పవోయ్
నాగమో నాయుడో వనపతికి రాదింక
తెగవేసి చెప్పవోయ్:

మాచెర్ల రైతులు:
మూడులోకాలేకమై యెత్తివచ్చినా
ఆడుదానికి జోహారనము, మే మనము
మాచెర్ల అడవులే మాకురేపల్లె
నాయుడేమాపాలి నందగోపయ్య

గురజాల రైతు (భార్య)
అమ్మా నాన్నని చూడాలనిపిస్తున్నది - మామా
ఒక్కసారి పన్నంపు. ఉన్నట్టే తిరిగొస్తా
యిక్కడఉన్నట్టే తిరిగొస్తా





గురజాల రైతు:
ఆ॥
మగనిమీద మమతుంటే కాపురం కావాలంటే
ఈ సీమలోని చిలుక ఆ సీమ వాలరాదే
పోరాదేపిల్లా

గురజాలరైతు (భార్య)
వాదా అమ్మకచెల్లా
(భర్త) పోరాదేపిల్లా
(భార్య) అపవాదా అమ్మకచెల్లా।

గురిజాల యువకుడు.
వడిసేల రువ్వేటి వయ్యారిపడుచా
జడిసిపోయేవారి జడిపించబోకే

మాచెర్ల యువతులు:
బంగారుతల్లికీ పంట మాలచ్చిమికి
పాలపొంగలి మొక్కుబళ్ళుచెల్లిద్దాము

మాచెర్ల యువకులు:
రండోయ్ నవయువకులు రండోయ్
దండులోన చేరండి రండోయ్
గరిడి సాములో దీరీ
గండుమగలుకండీ ॥రండోయ్॥

నాగమ్మ
ప॥ తానా। పంతము నాతోనా
అ॥ గామాలపాటి నాగమ్మకు సాటి ॥నా॥
చ॥ మగువలపై చలపట్టి, గెలిచినా
మగవాడెప్పుడైనా జగాన
నాయుడమ్మ పన్నాగమెసాగిన
నాగమనా। నే వీరనారినా। ॥తానా॥

Back ground Song:
ప॥ తీరిపోయెనా.... మాతా....
నేటితో నీ ఋణాను బంధము ॥తీ॥
చ॥ నీ కౌగిటిలో పెరిగి
నీ కరుణారస పానముజేసి
చొకళించు మావీర సింహముల
చొకజేసి సిరిక్షణభంగురమై ॥తీ॥

చ॥ పసిడి పొలాలూ - పచ్చవిటీళ్ళూ
కేశవ పూజలు - యెడబాపి
మాట కోసమై పరపంచలకూ
పోవలెనా పలనాటి మాతా ॥తీ॥

పేరమ్మ

ప॥ వచ్చునటే రాజా
నారాజా - మనరాజా
వలరాజు మించు అలరాజు
అ॥ చిలుకా! - రతనాల రామచిలుకా!
వలపు గులుకా - తేనె లొలుకా
పలుకవే - స్వాగతాలూ ॥వచ్చునటే॥
చ॥ గాలి తెరలలో తేలిపోయే
పూల బాలికలారా
మాలికలై - నానాథుని మెడలో
ఊయెల లూగండీ - హాయిగ ॥వచ్చునటే॥
— పిలచి దువ్వితే బేలవితానా
తెలుపకు నా వలపూ - మైనా
పలుకుము సమశ్రుతిలో యికనైనా
పలుకుము సమశ్రుతిలో ఓ వీణా
పాట పాడుదునే! - నే
ఆట లాడుదునే ॥వచ్చునటే॥

నర్తకి

ప॥ తేలగ రానా సుఖడోలికలోన నాతో
అ॥ నేడే నిజమురా నీ-రేపురాదురా ॥తేలగరారా॥
చ॥ ఇహమ్మేలేవి నాడూ - జీవిత ధనాలు వృధరా
మనసు దీర రసవిధులా ఏలెదు విరాళిధీర ॥తే॥
మందార గంధ మిదుగో
మరుమల్లె దండలివిగో
పన్నీటి జల్లులివిగో
మరితీయని పాయసమిదిగో

మాంచాల

ప॥ చందమామా - ఓ చందమామా
అ॥ జాలిరాదా నీకు నామీదా ॥చందమామా॥
చ॥ ఒక్కగడియ యాగుమా - ఒక్కటే ఒక మాట





ఊం కొనిపోవోయి చందమామా
పాపమా నాకేసి చూచి మాటాడితే
కోపమా నాపైన నీకుగూడ
నీపేరునకు నాకు పొంతనము లేదా
ఈ పాటికైన నే నోచుకోలేదా ॥చం॥

మాంచాల:

సాకీ॥ ఈ కుహూరాత్రి నా రాజు వేంచేయునా
నాజీవితము రవీభూతమ్ము చేయునా
పాట॥ వలపువెన్నెల చివికి పానలై సోనలై
వరదలై లోకాలముంచి తేలించునా? ॥ఈ॥

బాలచంద్ర:

ఓహో చారుశీలా -

మాంచాల:

ఓహోహో వీరబాలా

బాలచంద్ర:

ఈ విరాళి తీరుపవె - నా వరాల జవరాలా ॥ఓ॥

మాంచాల:

చలమూ బలమూ సాహసమూ విరాళికొరకే నా
సుమశరాళి కలగెదరా అరిజనాళి నగరాసైరించెదరా
ఓహోహో బాలవీరా - రణధీరా - విజితమారా॥

బాలచంద్ర:

నవయౌవ్వన ఫల భాగ్యములే నీ జీవన మేలా ప్రియురాలా
కలకదీరా వలపుమీరా - చేరరావే మాంచాలా
ఓహోహో చారుశీలా॥

మాంచాల:

నీ యూరుపులో గాలినై - నీదుపిగలో తారనై
నీ నీడనుగా నే లేనా - నీయడుగులలో నే రానా
ఓహోహో చంద్రబాలా....

బాలచంద్ర:

ఓహోహో చారుశీలా—

మాంచాల

రణములో తొడగొట్టి రాగోలబట్టి
వీరవిక్రమ కళా విస్ఫూర్తిమీర
చిరకీర్తి సౌత్రాలు సృష్టించుమనకు

మనగాధ భారతామ్నాయమ్ముగాగ
వ్రాయుమా బాకుతో వచ్చి నెత్తుటను
దేశకల్యాణమే దేశగౌరవమే
స్వేచ్ఛయే వీరుల జీవితాశయము
స్వాతంత్ర్య సిద్ధికై సల్పు సమరాన
చచ్చినా బ్రతికినా స్వర్గమ్ము మనదే
రమ్ము రమ్మో నాథ రా, మనోనాథా
కామ్మీ కృపాణమ్ము తెమ్ము విజయమ్ము
రమ్ము రమ్మో నాథ రా, మనోనాథా

బాలచంద్ర

మానవ నైజంబు మానలేనైతి
మన్నించవే నన్ను మగువ మాంచాలా
సురకోటి కావియాడ అరులు వెన్నాడ
బాలానాయక శౌర్య పటిమ జూపింతు
నాగమ్మ తలగొట్టి నలగాముబట్టి
నీమాట రణములో నిక్కమ్ము జేతు
దీవించి పంపవే దేవి మాంచాల

మాంచాల

రతిరాజ సుందరా రణరంగ ధీరా
కమల బాంధవ తేజ కరుణాలవాల
కృష్ణునికి దీటుగా కీర్తి ఘటియిల్ల
శ్రీశైల లింగంబు చెన్నకేశవుడూ
వరముల నొసంగగా వర్ధిల్ల గలరు
శత్రుజన విజయంబు సమకూరు మీకు
కలియుగంబున మీకు ఘనపూజ లమరు
జై వీర పల్నాటి శౌర్యకాసారా
జై వైరి దుస్తంత్ర చయ చూరకారా
జయము గండరగండ జగనొబ్బగండ
జై వైరి జనకాల జై బాలవీరా
జై బాలచంద్రా - జై శౌర్యసాంద్రా

War songs :

నాగమ్మ

ఝణఝణ కాలాంతక
ఝణ ఝణ రణరంగరాజ!
ఝణ కపాల మాలా భరణా





ఝణత్రినయన!
ఝణఝణఝణ - జయజయజయ
ఓంహరహర - ఓంహరహర - ఓం

బాలచంద్రుడు, బాలవీరులు

రా - కదలిరా - బాలవీరా
కదనాంతము చూతమురా
రా - కదలిరా - బాలవీరా
పలనాటి బాలవీరా
ఎత్తిన కైజారునకు శివ మెత్తించుకురా
పగదీర్పే బాధ్యత మన బాలురదేరా!
కడికండలు పెంచుకున్న కడిమిచూపు కాలమురా
కదలిరా - తరలిరా - బాలవీరా॥
పలనాటి బాలవీరా - పలనాటి బాలవీరా॥

నరసింగ

మాలకూడుగా మారె
మన మతమూ మన ధర్మమూ
మాలలు పలనాటి సీమ
మాన్యముగా గొందురట
విన్నారా సామంతులు
కన్నారా గండుమగలు
రాచపాడి విలుపండి - రండి! - రండి!

బ్రహ్మన్న, నాగమ్మ

బ్రహ్మన్న: తెరతీయగరాదా దేవా ॥తె॥
నాగమ్మ: తనవారూ పెరవారలనీ
తరతమ భావములూ మానీ
బ్రహ్మన్న: జగదానందమె పరమార్థముగా ॥తె॥
నరులు బ్రతుకరాదా - కదా
నాగమ్మ - బ్రహ్మన్న: సత్యము శివము సుందరమౌ
సాత్త్విక రూపము నిత్యముకాదా
మాలోయిక అనురాగము సమతా
శాంతి శాశ్వతమూ కావా
శాంతీ - శాశ్వతమూ కాదా—॥

నిర్మాత :
కోగంటి వెంకటసుబ్బారావు

పాటలు—మాటలు :
సముద్రాల వెంకటరాఘవాచార్య

మ్యూజిక్ :
గాలిపెంచల నరసింహారావు

నాట్యాచార్యుడు
వేదాంతం రాఘవయ్య

బా[illegible] ఫొటోగ్రఫీ :
నాగ[illegible]తేన్ బెనర్జీ
సీమా[illegible]
దీవించి[illegible]గ్రఫీ :
దిన్షా కె. టెహ్రాని

ఆర్టు డైరెక్షను :
నాగూర్ అండ్ వాలీ

సహాయదర్శకుడు :
మోహన్ కొఠూర్

సహాయకులు :
జె. ఎస్. స్వామి అండ్
ఎల్లా అప్పారావు

సహాయనిర్మాత :
అనుమకొండ

ఎడిటర్ :
మానిక్యన్

# పల్నాటి యుద్ధం

డైరెక్టర్
ప్రసాద్

*Distributors*
for Andhra
**Famous Films Circuit**
NELLORE - BEZWADA

Wrapper printed at Prajasakti Press - K 13/c - 25,000 copies